# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

**Report on**

# NSS Day Celebrations - 2016

**Organized by NSS Cell - MITS**

**24 September 2016**






**Submitted by: Dr. K.V.V. Raaju, NSS Program Officer & Asst. Professor, Dept. of Management Studies.**

The **National Service Scheme Day** was celebrated on 24th of September, 2016. The program started at 4.10 with opening remarks. Dr. N. Kumara Swamy Dean Recognized Research Center, Dr. Sudhakar Reddy, HOD Mathematics and in charge of I-B. Tech, Dr. G. Hampamma and the Program Officer NSS K V V Raaju were present at the celebration. On this occasion Dr N. Kumara Swamy spoke about the importance of service. He said that NSS was a platform for students who are willing to do SEVA to the society. Dr. Hampamma, Vice-Principal-Administration appreciated all the students for taking active part in NSS programs such as Swachha Bharat, Health Camps, Peace day, Heart Day, Literacy Day, and Blood Donation campus..

On this occasion Dr M. Sudhakar Reddy spoke about the use and importance of NSS activities. He said that NSS is a bridge between educational institutions and society. NSS PO K. V. V. RAAJU coordinated the program. The NSS students participated in cultural programs such as singing patriotic songs, dancing, and NSS song. The program was a grand success and it is a memorable day to the Team of NSS, MITS.

**Press Release**



**ప్రతి ఒక్కరూ సేవా గుణాలను అలవరుచుకోవాలి**

కురబలకోట/వాల్మీకిపురం: ప్రతి ఒక్కరూ సేవా గుణాలను అలవరుచుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు పేర్కొన్నారు.మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాడంతో పాటు ఎదుటివారికి సాయం చేసే సుగుణాలను అలవరుచుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి సమాజంపై బాధ్యతతో సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

## యువత సేవ చేయాలి

**కురబలకోట, న్యూస్‌టుడే:** సేవే లక్ష్యంగా యువత పని చేయాలని మిట్స్ ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ కె.వి.వి.రాజు స్పష్టం చేశారు. ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా శనివారం మిట్స్ కార్యకర్తలు పలు కార్యక్రమాలు చేపట్టారు. మిట్స్‌లో మొక్కలు నాటిన అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పీవో మాట్లాడారు. జీవితానికి పరమార్థం లభించాలంటే స్వార్థం వీడాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం, విద్య, వైద్యంతో పాటు అనేక రకాల సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో యువత సేవా కార్యక్రమాల్లో మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



మండల బాస నాయకులు కోరారు.

## మిట్స్‌లో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

**కురబలకోట సెప్టెంబర్ 24 (కెఎన్ఎన్)** అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హంపమ్మ మాట్లాడుతూ సేవ అనేది ఒక మంచి పదమని సేవ చేసే వారికి ఎప్పుడు సంతోషంగా, సంతృప్తిని పొందుతారని అన్నారు. డీన్ డాక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిరంతరం సేవా కార్యక్రమాలు తమకు వీలున్న వరకు చేయాలని కోరారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సాయిబరణి, కీర్తనలు అనంతపురం, గుజరాత్ మరియు డిల్లీలో జరిగే ఎన్ఎస్ఎస్ క్యాంపులకు జెఎన్‌టియు తరుపున ఎంపికైనట్లు ప్రకటించారు. తోటి విద్యార్థులు, అద్యాపకులు వారిని ప్రశంసించారు.



**ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు**

ఆంధ్రప్రభ Sun, 25 September 2016
epaper.prabhanews.com//c/13466561